203) మలహరి/ రాగమాలిక

ప॥ దైవమా నీపేరరేపణ లివి తప్పక వున్నవి జీవులకు।
భావించి కాదనిదొబ్బి దీకొనగ బ్రహ్మాదులకైనను వసమా॥

చ॥ యెక్కడ సిద్ధించు బ్రహ్మచర్యము యెదుటనే కొండల జూచినవేళను।
చక్కగా మనోవ్యభిచారంబున జలియించుగాక।
దిక్కునే విరతి ధనధాన్యంబులు చేతికి బోవయిన జూచి।
వొక్కటియై తా నండే మగ్నమునొందించుగాక॥

చ॥ కలుగునే తనివి బహుపదార్థములు గక్కన నంగళ్ళను జూచి।
కొలదిమీఱి గడుతీపులతో కోరుచు నోరూరుగాక।
వలనుగ సమాధి యెటువలె దొరకును వాజవారణంబుల జూచి।
యెలమితోడ ముంగిళ్ళనెల్ల జరియింపించు గాక॥

చ॥ యేరీతి నెలకొను నీమీదితలపు యిహలోకసౌఖ్యము చూచి।
భారపులంపటములుపై దగిలించి పనులకు బురికొలుపు గాక।
ధారుణి నేనివి గెలుచుట యెన్నడు తగ శ్రీవేంకటనాయక నీవే।
గారవించి రక్షింపుము నీకిది కడు నుపకారంబౌగాక॥